**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 19 ఆగష్టు, 2020.

## గెర్రిల్లా యోధుడు ఉత్తమ కమ్యూనిస్టు
## కామ్రేడ్ కొత్తపల్లి లక్ష్మీనారాయణ మృతికి సంతాపం

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ కొత్తపల్లి లక్ష్మీనారాయణ (90) రాత్రి చెన్నైలో మరణించారు. వారి మరణానికి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్రకమిటీ సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రఘాడ సానుభూతిని తెలియజేస్తున్నది.

గుంటూరు జిల్లా అమృతలూరు గ్రామంలో పేద కుటుంబంలో జన్మించిన కొత్తపల్లి లక్ష్మీనారాయణ చిన్న వయసులోనే పాలేరుగా జీవితం ప్రారంభించారు. కమ్యూనిస్టు పార్టీతో పరిచయమై సంఘాన్ని స్థాపించి హక్కులకోసం పోరాడారు. దానితో భూస్వామ్య పెత్తనాన్ని ఎదుర్కొని నిలబడ్డారు. అదే సమయంలో సాగుతున్న తెలంగాణ సాయుధ పోరాటంలోకి ప్రత్యక్షంగా వెళ్లి ఆనంద్ పేరుతో పాల్గొన్నారు. తుపాకీ కాల్చడం, గ్రనైట్‌లు విసరడంలో నైపుణ్యంగలిగి ఆనంద్ ప్రత్యేక పాత్ర పోషించారు. అనేక కీలక దాడుల్లో పాల్గొన్నారు. పోరాట విరమణ అనంతరం స్వగ్రామం వచ్చి ఉద్యమ నిర్మాణానికి పూనుకున్నారు.కామ్రేడ్ లక్ష్మీనారాయణపై పాత కేసులు బనాయించడం, స్థానిక భూస్వాములు హత్యాయత్నాలు చేయడంతో కామ్రేడ్ సుందరయ్య గారి సూచన మేరకు కుటుంబంతో సహా తమిళనాడులో రక్షణ పొందారు. అక్కడ వ్యవసాయం ప్రారంభించి స్థిరపడ్డారు. కామ్రేడ్ సుందరయ్య, లావు బాలగంగాధరరావు సంబంధాలు ఉండేవి. తమిళనాడు పార్టీలో పని చేశారు. ఎమర్జెన్సీ సమయంలో ఆంధ్ర పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశాల్ని చెన్నైలో రహస్యంగానే కామ్రేడ్ లక్ష్మీనారాయణ నిర్వహించారు. తనతోపాటు తన కుటుంబ సభ్యులను సైతం సానుభూతిపరులను చేశారు. ఆయన భార్య సరోజిని ఆయనతోపాటు చురుకైన పాత్ర నిర్వహించారు. ఆయన మరణం పార్టీకి తీరనిలోటు. లక్ష్మీనారాయణ మృతి పట్ల పార్టీ రాష్ట్రకార్యదర్శి పి.మధు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కా॥ డి.రమాదేవి సంతాపం ప్రకటించారు.

(జె. ప్రభాకర్)
ఆఫీసు కార్యదర్శి